క్లుప్తంగా

బాలికా విద్య ప్రోత్సహించాలి



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్: సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలికా విద్యను ప్రోత్సహించాలని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారి కుమారరాజా అన్నారు. గురువారం సింగానహళ్లి హైస్కూల్‌లో 'మేము పిల్లలం..అప్పుడే కాము తల్లులం' కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ వేలం వాయిదా

రాయదుర్గంటౌన్: పురపాలక సంఘం 2025–26 ఆర్థిక సంవత్సరానికి జంతువధ శాల మార్కెట్ వేలం వాయిదా పడింది. గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో దినసరి మార్కెట్ వేలం, వారపు సంత మార్కెట్, జంతు వధశాల మార్కెట్ సుంకం వసూళ్లకు బహిరంగ వేలం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఆర్‌ఓ కొండన్న, ఆర్‌ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సాల్వెన్సీ, డిపాజిట్ చెల్లించి 16 మంది పాల్గొన్నారు. దినసరి వేలం పాటలో ఎస్.మల్లికార్జునకు రూ.29.90 లక్షలకు కేటాయించారు. వారపు సంత మార్కెట్‌ను హెచ్చుపాట దారుడైన ఎస్.ఆంజనేయులుకు రూ.9.83 లక్షలకు కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.5.27 లక్షల నష్టానికి కేటాయించారు. దీంతో రెండు వేలం పాటలను కలిపితే రూ.10.47 లక్షల ఆదాయాన్ని మున్సిపాలిటీ కోల్పోయింది. చివరిగా జరిగిన జంతు వధ శాల వేలంలో ఎవరూ పాల్గొనకపోవడంతో శుక్రవారానికి వాయిదా పడింది.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పార్థసారథి

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి.పార్థసారథి చౌదరి ఎన్నికయారు. గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నిక జరిగింది. అధ్యక్ష స్థానానికి పార్థసారథి చౌదరి, హరి చక్రవర్తి పోటీపడ్డారు. బార్ అసోసియేషన్‌లో 46 మంది న్యాయవాదులు ఉండగా, పోలింగ్‌లో 37 మంది పాల్గొన్నారు. పార్థసారథికి 23 ఓట్లు రాగా, హరి చక్రవర్తికి 14 ఓట్లు వచ్చాయి. ఎన్నికైన పార్థసారథి చౌదరి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కరించడంలో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షుడిగా రామాంజనేయులు, కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారికగా బి, తిప్పే స్వామిలను ఎన్నుకున్నారు.

భక్తిశ్రద్ధలతో షబ్-ఏ-ఖద్ర్



మసీదులో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: పట్టణంలో ముస్లింలు గురువారం రాత్రి షబ్ ఏ ఖద్ర్ వేడుకలను (ఖురాన్ అవతరించిన రాత్రి) భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని జామియా చౌక్ మసీదు, మక్కా మసీదు, కుబా మసీదు, బిలాల్, ఫిర్దోస్, ఉస్మాన్, దర్గా మసీదు, తదితర మసీదుల్లో ముస్లింలు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక తరావీ నమాజ్ చేశారు. ఇమామ్‌లు, హాఫిజ్‌సాబ్‌లు షబ్ ఏ ఖద్ర్ ప్రాముఖ్యతను వివరించారు.

మాతాశిశు మరణాలను అరికట్టాలి

కుందుర్పి: మాతాశిశు మరణాల నియంత్రణే ధ్యేయంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక వైద్యాధికారిణి సోమేష్‌కుమార్ సూచించారు. గురువారం మండలంలోని ఎనుములదొడ్డి గ్రామంలో మాతాశిశు మరణాల నియంత్రణ, వేసవిలో గర్భిణులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు,మందులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది మధుబాబు,గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో మరింత జోష్

- ప్రలోభాలకు తలొగ్గకుండా మద్దతుగా నిలిచిన ఎంపీటీసీ సభ్యులు
- సమష్టి కృషితోనే విజయం సాధ్యమైందన్న సమన్వయకర్త తలారి రంగయ్య



విజయసంకేతం చూపుతున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పార్టీ నేతలు ఉమా, తదితరులు



ఎంపీటీసీలు వస్తున్న వాహనానికి అడ్డుపడిన ఎంపీటీసీ సోమశేఖర్ బంధువులు



ఎంపీపీ ఏకగ్రీవ తీర్మాణ పత్రాన్ని చించివేస్తున్న మాజీ ఎంపీపీ తలారి తిమ్మరాజమ్మ

కళ్యాణదుర్గం:నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీలో కంబదూరు ఎంపీపీ ఎన్నికతో జోష్ నిండింది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఎంపీపీ ఎన్నిక ప్రక్రియ సుగమమైందిజ టీడీపీ నేతలు కుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు ప్రలోభాలకు తలొగ్గకుండా ధైర్యంగా తమ మద్దతును కూడగట్టడంతో వైఎస్సార్‌సీపీపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగింది. గురువారం కంబదూరులో జరిగిన ఎంపీపీ ఎన్నికకు పార్టీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వరనాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మరాయుడు, డాక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య, జిల్లా కార్యదర్శులు ఆనంద్ చౌదరి, నీలి శంకరప్ప, యర్రంపల్లి కృష్ణమూర్తి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, పార్టీ వివిధ మండలాల కన్వీనర్లు కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, వడ్డే వెంకటప్ప, చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎస్ రాయుడు, గోళ్ల సూరి, మున్సిపల్ కన్వీనర్ సుదీర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాబురెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, వివిధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్‌కుమార్, దాదా, పాతలింగ, మల్లికార్జున, భాస్కర్, తిమ్మారెడ్డి, కుమార్, బసప్ప, నాయకులు భీమేష్, రమేష్, మల్లేశ్, మల్లారి వెంకటేశులు, ప్రియాంక, నాగలక్ష్మి, సర్పంచులు గంగాధర, హరి, అమర్, శివ, రాజగోపాల్, లక్ష్మీదేవి, చెన్నయ్య, చంద్రశేఖర్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది సమష్టి విజయం : కంబదూరు ఎంపీపీగా కె.లక్ష్మీదేవి విజయంపై పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య హర్షం వ్యక్తం చేశారు. సమష్టి కృషితోనే విజయం సాధ్యమైందన్నారు. ప్రలోభాలకు తలొగ్గకుండా ఎంపీపీ అభ్యర్థి విజయానికి సహకరించిన ప్రతి ఎంపీటీసీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో రాబోవు ఎన్నికల్లోనూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అడుగడుగునా అడ్డంకులు

కంబదూరు ఎంపీపీ ఎన్నికలో టీడీపీ నాయకులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. ఎంపీపీ ఎన్నిక ఆది నుంచి పూర్తయ్యే వరకు రసవత్తరంగా సాగింది. గురువారం కంబదూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక జరిగింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కంబదూరు ఎంపీపీగా ములకనూరు ఎంపీటీసీ తలారి తిమ్మరాజమ్మ ఎన్నికయ్యారు. రెండన్నరేళ్ల ఒప్పందం ప్రకారం ఎంపీపీ పదవిని అదే రాళ్ల అనంతపురానికి చెందిన ఎంపీటీసీ కె.లక్ష్మీదేవికి ఇవ్వాలని పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య నిర్ణయించారు. దీంతో తలారి తిమ్మరాజమ్మ తన పదవిని లక్ష్మీదేవికి అప్పగించారు. ఇటీవల ఎంపీపీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదల కావడంతో మరోసారి తానే రెండన్నరేళ్ల పాటు ఎంపీపీగా ఉండాలన్న ఉద్దేశంతో తలారి తిమ్మరాజమ్మ ఎన్నికలో పాల్గొంటుందని ఆమె భర్త ములకనూరు గోవిందు బహిరంగంగా తెలియజేశారు. దీంతో సమన్వయకర్త తలారి రంగయ్య కలగజేసుకొని ఎంపీటీసీలకు దిశా నిర్దేశం చేశారు.

డీఎస్పీ రవి బాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు..

డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. స్థానిక చెక్‌పోస్టు నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు ఎలాంటి వాహనాలకు అనుమతులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం సభ్యులను మాత్రమే లోపలికి అనుమతించారు. సీఐలు, ఎస్‌ఐ లు, పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఉద్దేహాళ్‌లో ఉద్రిక్తత



పార్టీ నాయకులతో కలసి ఉద్దేహాళ్ ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

- వైఎస్సార్‌సీపీ సర్పంచే లక్ష్యంగా టీడీపీ కక్షసాధింపు
- టీడీపీ దౌర్జన్యాలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే మెట్టు



సర్పంచ్ ఇంటి వద్ద రెడ్‌మార్క్‌ను పరిశీలిస్తున్న మెట్టు, పార్టీ నాయకులు

రాయదుర్గం/బొమ్మనహాళ్:నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్‌లో గత కొంత కాలంగా రౌడీరాజ్యం సాగుతోందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి ధ్వజమెత్తారు. ప్రశాంతంగా ఉండే గ్రామంలో కూటమి నాయ కులు కొందరు కావాలనే అలజడి సృష్టిస్తూ .. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు, దాడులు, బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. గురువారం పార్టీ నాయకులు, కార్యకర్త లతో కలసి మెట్టు గోవిందరెడ్డి ఉద్దేహాళ్ లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ బండూరు సర్పంచ్ రాధిక, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు రాజ్‌కుమార్ ఉద్దేహాళ్‌లో నిర్మించిన రాధిక కాంప్లెక్స్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉందంటూ టీడీపీ నాయకులు ఇప్పించిన తప్పుడు ఫిర్యాదుపై అధికారులు ఆగమేఘాలపై స్పందించిన తీరుపై తప్పుపట్టారు. భారీగా మోహరించిన పోలీసు బలగాల మధ్య సర్వే నిర్వహించడం, అదీ కుటుంబ యజమాని రాజ్‌కుమార్‌కు ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే రెడ్ మార్కు వేయడం దారుణమని మండిపడ్డారు. బళ్లారి నుంచి గుండ్లపల్లి వరకు జాతీయ రహదారి నిర్మిస్తామంటూ టీడీపీ నాయకులు చెప్పారని ఆ సమయాన ఎక్కడదాక రోడ్డేసినా తాము సహకరిస్తామని హితవుపలికారు.

పోలీసులను ఉసిగొల్పినా..? : సర్పంచ్ రాధిక కుటుంభం పై టీడీపీ నాయకులు చేస్తున్న అరచకాలు తెలిసి పరిశీలించేందుకు వస్తున్న విషయాన్ని బొమ్మనహాళ్ ఎస్‌ఐ నబీరసూల్ తెలుసుకుని గ్రామ గ్రామానా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్త లను ఉద్దేహాళ్ కు రావొద్దంటూ హెచ్చరికలు జారీచేయడం సరికాదని మెట్టు గోవిందరెడ్డి అన్నా రు. వైఎస్సార్‌సీపీ నాయకులపట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరి కాదన్నారు. తాము ఫిర్యాదులు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. అదే టీడీపీ నాయకులు ఫోన్లో చెప్పినా ఆగమేఘాలపై వాలిపోతున్నారని ధ్వజమెత్తారు.

కార్యకర్తల వెంటే నడుస్తాం

ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులతో గుడ్‌విల్ కొట్టేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్త పై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో బొమ్మనహాళ్, గుమ్మఘట్ట, డి హీరేహాళ్, మండల కన్వీనర్లు రామాంజనేయులు, గౌని లక్ష్మీ కాంతారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, రాయదుర్గం పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షులు బోర్‌వెల్ ఆనందరెడ్డి, బొమ్మక్కపల్లి సోమశేఖర్‌రెడ్డి, ఉమేష్‌యాదవ్, బొమ్మనహాళ్ వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, నాయకులు ఎంసీహెచ్ రాజకుమార్, లోకేష్, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, కోటేశ్వర్‌రెడ్డి, వన్నూర్‌స్వామి, సూర్యప్రతాప్‌రెడ్డి, డాక్టర్ బసప్ప, ఫొటో బసవరాజు, ఆం జనేయులు, ముక్కన్న, లక్ష్మీనారాయణ, వెంకటేశులు, సురేష్, చిదానంద, కొత్తూరు తిమ్మప్ప, మహేష్, నుంకేష్, దాదా కలందర్, తిరుమలరెడ్డి, సీన. ముత్తప్ప, సోషల్‌మీడియా అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మురడి మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మెట్టు గోవిందరెడ్డిపై కేసు

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిపై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్‌ఐ నబీరసూల్ తెలిపారు. మెట్టు, మండల కన్వీనర్ రామాంజనేయులు, సీనియర్ నాయకుడు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, మరో 50 మందిపై కేసు నమోదు చేశారు. ఉద్దేహాళ్‌లో అనుమతులు లేకుండా అంతరాష్ట్ర రహదారిపై ర్యాలీ నిర్వహించి, ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బంది కలిగించారని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

రీసర్వేకు సహకరించాలి

కూడేరు: భూమి గట్ల వద్ద రైతులు పరస్పర సహకారం అందిస్తే రీసర్వే పక్కాగా జరుగుతుందని తహసీల్దార్ మహబూబ్ బాషా తెలిపారు. గురువారం జయపురంలో రీసర్వేపై రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. అధికారుల సమక్షంలోనే పలవురు రైతులు గట్ల విషయంలో గొడవ పడ్డారు. రీసర్వే డీటీ ప్రసాద్, మండల సర్వేయర్ అయేషా సిద్ధిఖీ, వీఆర్వో గోపాల్, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఈ–కేవైసీ తప్పనిసరి

కూడేరు: బియ్యం కార్డులో పేరు ఉండి ఈ–కేవైసీ చేయించుకోని వారికి ఏప్రిల్ నెల బియ్యం కేటాయింపు రద్దవుతుందని సీఎస్‌డీటీ లక్ష్మీదేవి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడారు. మండల వ్యాప్తంగా 12,870 మంది రేషన్‌కార్డుదారులు ఉన్నారన్నారు. అందులో మొత్తం 37,199 మంది ఉండగా, ఇప్పటి వరకు 32,377 మంది ఈ–కేవైసీ చేయించుకున్నారన్నారు. ఇంకా 4,822 మంది చేయించుకోని వారు ఉన్నట్లు ఆమె తెలిపారు.

తాగునీటి చలివేంద్రాలు ప్రారంభం

ఉరవకొండ:మేజర్ పంచాయతీ అధ్వర్యంలో నాలుగు చలివేంద్రాలను మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ, ఈఓ గౌస్‌సాహెబ్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ సీఎస్‌ఐ చర్చి, పాత బస్టాండ్, ఆర్టీసీ డిపో వద్ద చలివేంద్రాలను పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పేదలకు భూపంపిణీ చేయాలి

కళ్యాణదుర్గం రూరల్: భూమి లేని నిరుపేదలను గుర్తించి, ఒక్కో కుటుంబానికి మూడు ఎకరాల భూపంపిణీ చేయాలని ఎస్సీ, ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షుడు చెలమప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోవిందప్ప కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు.

డీలర్లు అందుబాటులో ఉండాలి

బొమ్మనహాళ్: చౌక డీపోల డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి రేషన్ సక్రమంగా అందించాలని తహసీల్దార్ మునివేలు తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో చౌక దుకాణాల నిర్వాహకులు, ఎండీయూ వాహనదారులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి నెలా 18వ తేదీ వరకు ఎండీయూ వాహన నిర్వాహకులు అందుబాటులో ఉండాలన్నారు. డీటీలు శ్యామ్, సుధాకర్, ఆర్‌ఐ బాలకృష్ణ, డీలర్ల సంఘం అధ్యక్షుడు పయ్యావుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

రాయదుర్గంటౌన్: సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. గురువారం మున్సి ప ల్ కార్యాలయం వద్ద సర్వసభ్య సమావేశం జరిగింది. రాము, మల్లేష్, తిప్పయ్యస్వామి పాల్గొన్నారు.

సామూహిక ఇఫ్తార్ విందు



లక్ష్మంపల్లిలోని ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు: లక్ష్మంపల్లిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో మాజీ ఎంపీ తలారి రంగయ్య గురువారం పాల్గొ న్నా రు. మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, కన్వీనర్లు ఎమ్మెస్ రాయుడు, గోళ్ల సూరి, చంద్రశేఖర్ రెడ్డి, కురుబ హనుమంతరాయుడు, నాయకులు శెట్టూరు తిప్పే స్వామి, వీరాంజనేయులు, గొల్ల హరికృష్ణ, రోజా వలి, ఖాసీమ్, చాంద్ బాషా, రాజాక్, కంబాపల్లి మంజునాథ రెడ్డి, ప్రసాద్, రాము, గొల్ల బాలప్ప పాల్గొన్నారు.

మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



మహేష్ భౌతికాయానికి నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: హనకనహాళ్ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ (47) బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మాజీ ఎంపీటీసీ రమణరెడ్డి, రాయదుర్గం వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, బోర్‌వెల్ ఆనంద్‌రెడ్డిలు మహేష్ భౌతికాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

ఘనంగా నంది విగ్రహ ప్రతిష్ట



భూపసముద్రంలో పాదగట్ట వద్ద ప్రతిష్టించిన నంది విగ్రహం

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రంలో ఆంజనేయస్వామి పాదగట్ట వద్ద నంది విగ్రహాన్ని గురువారం ప్రతిష్ఠించారు.శ్రీరామనవమి రోజున ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహించేందుకు నంది విగ్రహాన్ని ముందుగా ప్రతిష్ఠించినట్లు గ్రామస్తులు తెలిపారు.

రాయదుర్గం వైస్ ఎంపీపీగా కురుబ అరుణ్‌కుమార్



వైస్ ఎంపీపీగా ఎన్నికైన కురుబ అరుణ్‌కుమార్‌కు డిక్లరేషన్ అందజేస్తున్న దృశ్యం



అరుణ్‌కుమార్,ఎంపీటీసీలను అభినందిస్తున్న మెట్టు గోవిందరెడ్డి, ఇతర నాయకులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం మండలం వైస్ ఎంపీపీ–1 గా వైఎస్సార్‌సీపీ వడ్రవన్నూరు ఎంపీటీసీ కురుబ అరుణ్‌కుమార్‌ను ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, ఎన్నికల ప్రొసిడింగ్ అధికారి శ్రీనివాసయాదవ్, ఎంపీడీవో కొండన్న ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ ఎన్నిక జరిగింది. వైఎస్సార్‌సీపీకి చెందిన మొత్తం 12 మంది ఎంపీటీసీల్లో వైస్ ఎంపీపీ–1గా ఉన్న వైఎస్సార్ సీపీ కాశీపురం ఎంపీటీసీ కావలి సత్యనారాయణ గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రస్తుతం జరిగిన వైస్ ఎంపీపీ ఎన్నికకు 10 మంది ఎంపీటీసీలు పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వగృహం వద్ద వైస్ ఎంపీపీ ఎన్నిక విషయమై ఎంపీటీసీ సభ్యులకు పార్టీ విప్ జారీ చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. 10 మంది ఎంపీటీసీలతోపాటు జడ్పీటీసీ మల్లికార్జున, మండల కోఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషాను అధికారులు లోపల వెళ్లేందుకు అనుమతిచ్చారు. సమావేశ భవనంలో ఎన్నికల అధికారుల సమక్షంలో వైస్ ఎంపీపీగా వడ్రవన్నూరు ఎంపీటీసీ అరుణ్‌కుమార్ పేరును జుంజురాంపల్లి ఎంపీటీసీ ఎం.సురేష్ ప్రతిపాదించగా బానేపల్లి ఎంపీటీసీ పి.లక్ష్మీ బలపరిచారు. అనంతరం పది మంది ఎంపీటీసీ సభ్యులు చేతులెత్తి అరుణ్‌కుమార్‌కు మద్దతు తెలిపారు. దీంతో ఎన్నికల అధికారి వైస్ ఎంపీపీ–1గా అరుణ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ప్రకటించారు. ఎన్నికల ప్రొసిడింగ్ అధికారి అరుణ్‌కుమార్‌తో ప్రమాణం స్వీకారం చేయించి వైస్ ఎంపీపీగా ఎన్నిక చేస్తూ డిక్లరేషన్ ఫారాన్ని అందజేశారు. వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి, ఎంపీటీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్బన్ సీఐ జయానాయక్, ఎస్‌ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు మధ్య వైస్ ఎంపీపీ ఎన్నిక సజావుగా జరిగింది.

కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెబుదాం : భవిష్యత్తు వైఎస్సార్‌సీపీదే అని, నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా, ఐక్యమత్యంతో కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెబుదామని సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీగా అరుణ్‌కుమార్ ఎన్నిక అనంతరం స్థానిక గౌని ఉపేంద్రరెడ్డి స్వగృహంలో మెట్టుతోపాటు ఎంపీటీసీలు, నాయకులను అరుణ్‌కుమార్ సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మండల కన్వీనర్లు గొల్ల రామాంజనేయులు, మేకల శ్రీనివాసులు, గౌని కాంతారెడ్డి, మాజీ ఎంపీపీ నాగరాజు రెడ్డి, నాయకులు శివారెడ్డి, మాధవరెడ్డి, పొరాళ్ల శివకుమార్, శ్రీరామిరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

కణేకల్లు ఎంపీపీగా వండ్రయ్య ఏకగ్రీవ ఎన్నిక



ఎంపీపీగా డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న ఎన్నికల అధికారి భార్గవ్



ఎంపీపీ, ఎంటీసీలను సన్మానించి అభినందిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: కణేకల్లు ఎంపీపీ పీఠం వండ్రయ్యకు వరించింది. గరుడచేడు వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అయిన వండ్రయ్యను ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రెసిడింగ్ అధికారి భార్గవ్, ఏపీఓ శ్రీనివాసులు నేతృత్వంలో ఎంపీపీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. కణేకల్లు–1, కణేకల్లు–2, కణేకల్లు–3, కణేకల్లు–4, కణేకల్లు–5, గరుడచేడుతోపాటు బెణికల్లు, 43 ఉడేగోళం, మాల్యం, యర్రగుంట–1, యర్రగుంట–2, జక్కలవడికి, పెనకలపాడు, తుంబిగనూరు ఎంపీటీసీలు హాజరయ్యారు. పూలచెర్ల, కళేకుర్తి, సొల్లాపురం, ఎన్.హనుమాపురం ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. ఎంపీపీ స్థానానికి నామినేషన్ల ప్రక్రియ 10 గంటలకు ప్రిసైడింగ్ అధికారి ప్రారంభించారు. ఎంపీపీగా గరుడచేడు ఎంపీటీసీ వండ్రయ్య పేరును కణేకల్లు–5 ఎంపీటీసీ యు.లీలావతి ప్రతిపాదించగా... తుంబిగనూరు ఎంపీటీసీ జయరాములు బలపరిచారు. నామినేషన్ల స్వీకరణకు గడువు ముగిసే సమయానికి వండ్రయ్య ఉండడంతో ఎంపీపీగా వండ్రయ్యను ఎన్నికల అధికారి భార్గవ్ ఏకగ్రీవం ప్రకటించారు. అనంతరం ఎన్నికల అధికారి అతని చేత ప్రమాణాస్వీకారం చేయించారు. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్‌ఐ నాగమధులు ఎన్నికల బందోబస్తును పరిశీలించారు. తనపై ఎంతో విశ్వాసం ఉంచి ఎంపీపీగా ఎంపిక చేశారని ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ వండ్రయ్య పేర్కొన్నారు. మండలాభివృద్ధితోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి , తనను ఎంపీపీగా ఎన్నుకున్న ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఇది సమష్టి విజయం..

కణేకల్లు ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం వెనుక సమిష్టి కృషి ఉందని రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. మనస్పర్థలకు తావివ్వకుండా సమన్వయంతో పని చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు స్వగృహంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రలోభాలకు లొంగకుండా ఎంపీపీ విజయానికి అండగా నిలబడం అభినందనీయమన్నారు. వండ్రయ్యతో పాటు ఎంపీటీసీలను అభినందించారు. వైఎస్సార్‌సీపీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, కార్యదర్శి పాటిల్ చెన్నకేశవరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పాటిల్ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షులు వేమన, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలేరి రామచంద్రారెడ్డి, యంద్రకాయల వన్నూరప్ప, హళ్లి నాగరాజు, డి.శ్రీనివాసులు, కెనిగుంట రామిరెడ్డి, రమణరెడ్డి, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, కురుబ లోకేష్, తేజ, జేజేటీ ప్రభాకర్‌రెడ్డి, మల్రెగౌడ్, బోయ నాగరాజు, రవి, మారెంపల్లి నాగరాజు, రామన్న పాల్గొన్నారు.

ఉరవకొండ వైస్ ఎంపిపిగా ఈడిగ ప్రసాద్‌గౌడ్

- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, నాయకులు



ఈడిగ ప్రసాద్‌గౌడ్‌ను అభినందిస్తున్న విశ్వ

ఉరవకొండ: ఉరవకొండలో గురువారం జరిగిన ఎన్నికలో వైస్ ఎంపీపీ–2గా ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాయలంలో ఎన్నికల అధికారిణి కుష్భూకొఠారి, ఎంపీడీఓ రవిచంద్ర ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలో 21 మంది ఎంపీటీసీ సభ్యులకు గాను 19 మంది సభ్యులు ఎన్నికల్లో పాల్గొన్నారు. ఇందులో 18 మంది వైఎస్సార్‌సీపీకి చెందిన వారు కాగా, ఒకరు సీపీఐ నుంచి గెలిచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. నింబగల్లుకు చెందిన ఎంపీటీసీ సభ్యులు ఈశ్వర్ వైస్ ఎంపీపీగా ఈడిగ ప్రసాద్‌గౌడ్ పేరును ప్రతిపాదించగా, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి బలపరిచారు. అనంతరం మిగిలిన 19 మంది సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. వైస్ ఎంపీపీ–2గా ఈడిగ ప్రసాద్‌గౌడ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ–1 శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

విజయోత్సవ సంబరాలు:

స్థానిక వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైస్ ఎంపీపీ–2గా ఎంపికైన ఈడిగ ప్రసాద్‌గౌడ్‌ను పూలమాలతో సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విశ్వతో కలిసి వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ కేక్ కట్ చేశారు. విశ్వ మాట్లాడుతూ ఉరవకొండ వైస్ ఎంపీపీ–2 ఈడిగ ప్రసాద్ ఎన్నికై య్యేలా మద్దతు తెలిపిన పార్టీ ఎంపీటీసీలను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ–1 వై.శ్రీనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ–2 ఈడిగ ప్రసాద్‌గౌడ్, ఎంపీటీసీలు చందా చంద్రమ్మ, జానికి, సాధు లక్ష్మీదేవి, కురుబ లక్ష్మీదేవి, అంగదాల గీత, డొకారి మంజుల, లీలావతి, దీవెనమ్మ, చిట్టెమ్మ, సుంకమ్మ, శోభ, ఈశ్వర్‌బాబు, తొండ్లం వెంకటేష్, వన్నూర్‌సాబ్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనకొండ్ల ఉప సర్పంచు ఎన్నిక ఏకగ్రీవం



హరిప్రసాద్‌కు ధ్రువపత్రం అందిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రెడ్డి

వజ్రకరూరు: కొనకొండ్ల మేజర్ పంచాయతీ ఉప సర్పంచుగా 1వ వార్డు సభ్యుడు చి న్న లింగప్ప గారిహరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామో దర్‌రెడ్డి వెల్లడించారు. గురువారం కొనకొండ్ల సచివాలయంలో ఉపసర్పంచు ఎన్నిక జరిగింది. ఉప సర్పంచుగా 1వ వార్డు సభ్యుడు చిన్న లింగప్పగారి హరిప్రసాద్ పేరును 9 వార్డు సభ్యుడు రామచంద్ర ప్రతిపాదించారు. పోటీ లేకపోవడంతో ఉపసర్పంచుగా హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్‌ఓ దామోదర్‌రెడ్డి ప్రకటించారు. హరిప్రసాద్‌ను సర్పంచు ఇందిరమ్మ, గ్రామ కార్యదర్శి ఎంవీ. ప్రసాద్, గ్రామపెద్దలు నంచర్ల లాలెప్ప, ఉన్నం మోహన్, పాలకవర్గ సభ్యులు అభినందించారు.